# పాపన్న జీవితం అందరికీ ఆదర్శం

- జిల్లాలో ఘనంగా సర్దార్ జయంతి వేడుకలు
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు

తొర్రూరు: పాపన్నగౌడ్ విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న గౌడ సంఘాల ప్రతినిధులు

ఇనుగుర్తి: పాపన్న చిత్రపటానికి పూలమాల వేస్తున్న సమ్మిగౌడ్

మహబూబాబాద్ రూరల్: జిల్లా వెనుకబడిన సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఆదివారం కలెక్టరేట్‌లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదనపు కలెక్టర్లు డేవిడ్, లెనిన్ వత్సల్ టోప్పో హాజరై పాపన్న చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహస్వామి, అధికారులు, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని పలు కాలనీల్లో పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. జమాండ్లపల్లిలో గౌడ కులస్తుల ఆధ్వర్యంలో యువకులు ర్యాలీ తీసి ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు. బహుజన వీరుడు, బడగు వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. నర్సయ్య, కార్తీక్, వెంకన్న, సత్యం, సుధాకర్ పాల్గొన్నారు.

**బహుజన విప్లవ జ్యోతి పాపన్న**

తొర్రూరు: బహుజన విప్లవ జ్యోతి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని జనగామ ఏసీపీ కొండం పార్థసారథిగౌడ్ అన్నారు. ఆదివారం పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా తొర్రూరులో గౌడ సంఘాల ఆధ్వర్యంలో గోపా మండల అధ్యక్షుడు రాయపల్లి యాకయ్యగౌడ్ సమన్వయంతో ఏర్పాటు చేసిన ఉత్సవాల్లో గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య, వైస్‌చైర్మన్ సురేందర్‌రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పాపన్న చరిత్రను పాఠ్యపుస్తకాల్లో ఏర్పాటు చేయాలన్నారు. పాపన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టాలని, రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాను పాపన్న జిల్లాగా మార్చాలని డిమాండ్ చేశారు. గౌడ, కౌండిన్య సహకార పరపతి, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అసోసియేషన్, కంఠమహేశ్వర సహకార పరపతి సంఘాల ప్రతినిధులు ఐలయ్యగౌడ్, రమేశ్‌గౌడ్, రమేశ్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, అశోక్‌గౌడ్, కుమార్‌గౌడ్, శేఖర్‌గౌడ్, నిమ్మల వెంకన్నగౌడ్, రావుల యాదగిరిగౌడ్ పాల్గొన్నారు.

**పాపన్న జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి..**

కురవి(సీరోలు): సీరోలు మండలం కొత్తూరు(సీ) గ్రామంలో గౌడ సంఘం నాయకులు బొమ్మగాని మల్సూరుగౌడ్ అధ్వర్యంలో సర్వాయి పాపన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక, రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడారు. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన వీరుడు సర్దార్ పాపన్న అని కొనియాడారు. పాపన్నను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. మాజీ సర్పంచ్ యానాల గంగాధర్‌రెడ్డి, మలిశెట్టి వేణు, పగడాల కృష్ణారెడ్డి, వీరన్న, నాయకులు రాములు, సీతారాములు, మల్లయ్య, బాబు, నరేశ్, వెంకటేశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు. అదేవిధంగా కురవి మండలంలోని తట్టుపలిలో మోకు దెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి బూడిగె భద్రసేనగౌడ్ ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా గౌడజన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు. గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు దొంతు రామూర్తిగౌడ్, నక్క ఉప్పలయ్య, కత్తి వెంకన్న, గాలి చిన్నసైదులు, గౌని వెంకన్న, గౌని ఉప్పలయ్య పాల్గొన్నారు.

**పాపన్న ఆశయ సాధనకు కృషి చేయాలి**

గార్ల: సర్దార్ సర్వాయి పాపన్న 374 జయంతి వేడుకలను ఆదివారం గార్లలో గౌడసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గౌడ కులస్తులు, ప్రజాప్రతినిదులు, నాయకులు పాపన్న ఫ్లెక్సీకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం జిల్లా కమిటీ సభ్యుడు తోడేటి శ్రీనివాస్ మాట్లాడుతూ.. పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాముగౌడ్, వెంకన్నగౌడ్, కృష్ణగౌడ్, విజయరాముడుగౌడ్, వెంకటరాజ్యంగౌడ్, కుమార్‌గౌడ్, రవిగౌడ్, నాగేశ్వరరావు, యాకూబ్‌పాషా పాల్గొన్నారు.

**నర్సింహులపేటలో..**

నర్సింహులపేట: బడుగు, బలహీన వర్గాల వారికి సమన్యాయం అందించిన ఆదర్శప్రాయుడు సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను ఆదివారం మండల కేంద్రంతోపాటు పెద్దనాగారంలో ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకులు మాట్లాడుతూ శ్రమజీవులు, పేదలకు బాసటగా నిలిచిన పాపన్న చిరస్మరనీయుడని కొనియాడారు.

**కేసముద్రంలో..**

కేసముద్రం: మండలంలోని అమినాపురం కౌండన్య గౌడ సంక్షేమ సంఘం ఫంక్షన్ హాల్‌లో ఆదివారం కేజీకేఎస్ ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. గౌడ కులస్తులు ఐక్యంగా హక్కులను సాధించుకోవాలని సూచించారు. సంఘం అధ్యక్షుడు చిర్ర యాకాంతంగౌడ్, సభ్యులు వెంకట్రామనర్సయ్య, సమ్మయ్యగౌడ్, వెంకన్న, యాకయ్య, దయాకర్, వేలాద్రి, వెంకన్న, నాగయ్య ఉన్నారు.

**నెల్లికుదురులో..**

నెల్లికుదురు: మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా పాపన్న విగ్రహానికి గౌడ కుల సంఘ నాయకులు నివాళులర్పించారు. కుల స్తులు, కల్లుగీత కార్మిక, గోపా సంఘం నాయకులు పాల్గొన్నారు.

**పాపన్న ఆశయాలను కొనసాగించాలి**

ఇనుగుర్తి: సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మిగౌడ్ అన్నారు. మండల కేంద్రంలో గౌడ కౌండిన్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు కూటికంటి మధుగౌడ్ ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి నివాళులర్పించారు. ఇనుగుర్తిలో పాపన్న విగ్రహాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. అనంతరం రెండు కిడ్నీలు పాడై బాధపడుతున్న బండారు రాములును పరామర్శించి రూ.5వేల ఆర్థిక సాయం చేశారు. గౌడ కౌండిన్య సంఘం గౌరవ సలహాదారు ఏఎస్సై కందునూరి వెంకన్న, ప్రధాన కార్యదర్శి గండి అశోక్, కోశాధికారి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ వెంకన్న, రామ్మూర్తి, నాగన్న, చంద్రయ్య, బాబురావు, కట్టయ్య, సలీం పాల్గొన్నారు.

**మరిపెడలో..**

మరిపెడ: మండల కేంద్రంతో పాటు యల్లంపేట తదితర గ్రామాల్లో వివిధ సంఘాల ఆధ్వర్యంలో సర్దార్ పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాపన్న చేసిన కృషిని కొనియాడారు.

**దంతాలపల్లిలో..**

దంతాలపల్లి: మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో గోపా సంఘం ఆధ్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గోపా సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, మహేశ్‌గౌడ్, వెంకన్న, యాకయ్య, అశోక్, వెంకన్న, ఉప్పలయ్య, వెంకటయ్య, రవి, వెంకటనారాయణ, ముత్తు పాల్గొన్నారు.

గార్ల: కేక్ కట్ చేస్తున్న కులస్తులు, సంఘం నాయకులు

నెల్లికుదురు: పాపన్న విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు


నర్సింహులపేట: పెద్దనాగారంలో నివాళులర్పిస్తున్న సంఘం నాయకులు

# ఘనంగా తీజ్ వేడుకలు

- గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రాకేశ్‌రెడ్డి

కురవి: రాకేశ్‌రెడ్డిని సన్మానిస్తున్న సంఘం నాయకులు

కురవి, ఆగస్టు 18: తీజ్ వేడుకలను జిల్లాలోని బంజారాలు ఆదివారం ఘనంగా జరుపుకొన్నారు. కురవిలోని గోర్ బంజారా తీజ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిమజ్జనం చేశారు. ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేశ్‌రెడ్డి, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ భీమానాయక్, సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షుడు సంజీవనాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు ప్రత్యేక స్థానం ఏర్పడిందన్నారు. ప్రత్యేక రిజర్వేషన్లు, తండాలను పంచాయతీలుగా చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతోందన్నారు. గిరిజనుల పండుగలకు ప్రత్యేక స్థానం, సేవాలాల్ జయంతిని అధికారంగా నిర్వహించినట్లు తెలిపారు. గోర్ బంజారాల ప్రత్యేక ఆరాధ్య పండుగ తీజ్ అని, ప్రతి ఏటా పెళ్లి కానీ గిరిజన యువతులు ఘనంగా నిర్వహిస్తారని సంజీవనాయక్, భీమా నాయక్ తెలిపారు. సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేందుకు ప్రతి గిరిజనుడు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ దేవందర్, కోఆర్డినేటర్ శివ వర్మ, కోకన్వీనర్ ప్రవీణ్‌నాయక్, నవీన్‌నాయక్, బీఆర్ఎస్ మండల నాయకులు గుగులోతు రవినాయక్, రామునాయక్, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు విష్ణునాయక్, మంగీలాల్, బిచ్చు, హరి, తరుణ్, కల్యాణ్, రాందాస్, ఎస్పీ నాయక్, నగేశ్ పాల్గొన్నారు.

**ఎర్రచక్రుతండాలో..**

నర్సింహులపేట: మండలంలోని వివిధ తండాల్లో ఆదివారం తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన యువతులు తొమ్మిది రోజుల పాటు గోధుమ నారును పెంచి బతుకమ్మలుగా చేసి ప్రత్యేక పూజలు నిర్వంచారు. తొమ్మిదో రోజు యువతులు నూతన వస్త్రాలు ధరించి డప్పుచప్పుళ్ల నడుమ గోధుమ బుట్టలను (తీజ్) ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులో నిమజ్జనం చేశారు. వేడుకల్లో గిరిజన మహిళలు పాల్గొన్నారు.

**తీజ్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్**

మహబూబాబాద్ రూరల్: మానుకోట మున్సిపల్ పరిధి 20 వార్డులో నిర్వహించిన తీజ్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్– సీతామహాలక్ష్మి పాల్గొన్నారు. గిరిజన సోదరులతో కలిసి మేరీ యాడీకి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, నైవేద్యాలను సమర్పించారు. అనంతరం తండా వాసులతో కలిసి శంకర్‌నాయక్ దంపతులు తీజ్ నిమజ్జనం చేశారు.


మహబూబాబాద్ రూరల్: తీజ్ వేడుకల్లో పాల్గొన్న శంకర్‌నాయక్

# ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కేసముద్రం, ఆగస్టు 18: మండల కేంద్రంలోని గీతాంజలి హైస్కూల్‌లో 2003–04 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు అమినాపురంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం అ'పూర్వ' సమ్మేళనం నిర్వహించారు. ఆప్యాయంగా పలకరించుకొని, చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఏ వృత్తిలో స్థిరపడినా ఆ వృత్తిలో నైపుణ్యాన్ని పెంపొందించుకొని అభివృద్ధి చెందాలన్నారు. కార్యక్రమంలో గురువులు గనె యాదగిరి, నరసింహస్వామి, సాయిలు, బాలరాజు, నవీన్‌కుమార్, శ్రీనివాస్, బండారు నిర్మల, సంతోష్‌కుమార్, రవి, విద్యార్థులు వెలిశాల నవీన్, తాళ్లపల్లి రాజు, సామల సృజన్‌కుమార్, ఇస్సంపల్లి ఉదయ్, బిల్లిపల్లి సుధీర్, రాధాకృష్ణ, విజయ్ తదితరులు ఉన్నారు.

# తండ్రి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన తనయులు

తండ్రి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కుమారులు

కేసముద్రం, ఆగస్టు 18: మండలంలోని మహిముడ్ పట్నం శివారు కాలనీ తండాలో పోలెపాక వీరస్వామి విగ్రహాన్ని ఆయన కుమారులు కమలాకర్, రాజు, భార్య సరోజన ఆదివారం ఆవిష్కరించారు. కాలనీతండాకు చెందిన వీరస్వామి మూడేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన వర్ధంతి సందర్భంగా తండ్రి జ్ఞాపకార్థం ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమలాకర్, రాజును గ్రామస్తులు అభినందించారు. వీరస్వామి కుమార్తెలు స్వరూప, రమ, సునీత, గ్రామస్తులు ఏశవోయిన ఎల్లయ్య, శతకోటి నరేశ్, పిట్టల విజేందర్, నరేందర్, పాశం కొమురయ్య, జాటోత్ వాల్య ఉన్నారు.

## సెల్‌ఫోన్స్ అందజేత

కొత్తగూడ, ఆగస్టు 18: మండలంలోని పోలీస్ స్టేషన్ పరిధిలో నలుగురు వ్యక్తులు పోగొట్టుకున్న రూ.60వేల విలువైన సెల్ ఫోన్‌లను సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని బాధితులకు అప్పగించినట్లు ఎస్సై కుశకుమార్ తెలిపారు. ఎవరైనా మొబైల్ ఫోన్ పోతే స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తుల నుంచి వచ్చే మెస్సేజ్‌లు, లింక్‌లను ఓపెన్ చేయొద్దని సూచించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-318996

WANTED

jobs Apply Now!

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-325790-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

## గొర్రెల మందపై కుక్కల దాడి

*14 గొర్రెలు మృతి, 10కి గాయాలు*

బయ్యారం, ఆగస్టు 18: మండలంలోని వినోభనగర్ గ్రామంలో గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా, 14 గొర్రెలు మృతిచెందాయి. బాధితుడి కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కన్నబోయిన సధానందం గొర్రెలు పెంచుతూ జీవనం సాగిస్తున్నాడు. రోజు వలే మేతకు తీసుకెళ్లి వచ్చి ఇంటి సమీపంలో కొట్టంలోకి మందను తోలాడు. శనివారం రాత్రి గొర్రెల మందపై కుక్కలు దాడి చేశాయి. ఉదయం లేసి చూడగా 14 గొర్రెలు మృతి చెంది ఉన్నాయని, పది గొర్రెలకు గాయాలైనట్లు గుర్తించి వెంటనే వైద్యశాలకు తరలించాడు. మృత్యువాత పడిన గొర్రెల వల్ల సుమారుగా రూ.2లక్షల వరకు నష్టం జరిగిందని బాధితుడు పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా గ్రామంలో కుక్కల బెడద ఉన్నదని, ప్రజలపై దాడి చేస్తున్నాయని, ఎవరూ పట్టించుకోవటం లేదని స్థానికులు వాపోతున్నారు.

## రెండు బైక్‌లు ఢీ..

కురవి, ఆగస్టు 18: రెండు బైక్‌లు ఢీకొనడంతో యువతికి గాయాలైన ఘటన మండలంలోని అయ్యగారిపల్లి 365 జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగింది. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం.. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన తాటికొండ సత్యనారాయణ, తన కూతురు విజయలక్ష్మితో కలిసి బైక్‌పై మహబూబాబాద్ నుంచి స్వగ్రామానికి వెళ్తున్నారు. ఈ క్రమంలో కురవి మండలం కందికొండ గ్రామ శివారు బంజారా తండాకు చెందిన ఇస్లావత్ రమేశ్ బైక్‌పై వచ్చి సత్యనారాయణ వాహనాన్ని అయ్యగారిపల్లి వద్ద వెనుక నుంచి ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో విజయలక్ష్మికి గాయాలు కావడంతో 108 వాహనంలో మహబూబాబాద్ ఏరియా దవాఖానకు తరలించారు.

## సీపీఎస్‌పై ఉద్యోగుల నిరసన

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 18: పట్టణంలోని కంకర బోర్డ్ ఉన్నత పాఠశాలలో ఆదివారం మండల సీపీఎస్ ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. టీఎస్‌సీపీఎస్‌ఈయూ జిల్లా అధ్యక్షుడు నాగముని మాట్లాడుతూ.. ఈ సీపీఎస్ విధానం వల్ల అనేక మంది ఉద్యోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వం హామీ మేరకు వెంటనే సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్ విధానం తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ నెల 23న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల వద్ద నిరసన చేపట్టాలని పేర్కొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠాపనకు విరాళం

కేసముద్రం, ఆగస్టు 18: మండలంలోని బోడతండాలో ఏర్పాటు చేస్తున్న దుర్గమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపనకు ధన్నసరి గ్రామ మాజీ ఉపసర్పంచ్ రూ.63వేలను ఆదివారం విరాళంగా అందించారు. దుర్గమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠాపన వేడుకలు ప్రారంభమవగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆయ్యగారు ప్రభాకరాచారి, బోడ శ్రీనివాస్, బిచ్చునాయక్, రవి, రాజుకుమార్, బానోత్ చందర్, మోతీలాల్ ఉన్నారు.

విరాళం అందజేస్తున్న వెంకన్న

# కాంగ్రెస్ పార్టీ హామీలన్నింటినీ అమలు చేయాలి

సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు సంజీవ్‌నాయక్

సదస్సులో మాట్లాడుతున్న సంజీవ్‌నాయక్

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 18: కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని సేవాలాల్ సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భూక్యా సంజీవ్‌నాయక్ అన్నారు. ఆదివారం పట్టణంలోని పేరాల కట్టయ్య ఫంక్షన్ హాల్‌లో ధరావత్ వెంకన్ననాయక్ అధ్యక్షతన నిర్వహించిన సేవాలాల్ సేన జిల్లా సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీ ప్రకారం 12శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. జీవో నంబర్ 3 ప్రకారం ఏజెన్సీ ప్రాంత ఉద్యోగాలను భర్తీ చేయాలన్నారు. కొందరు కావాలనే కేసులు పెట్టించి గిరిజనులు పొందుతున్న రిజర్వేషన్‌పై కుట్ర చేస్తున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తండాలను అభివృద్ధి చేస్తూ, అన్ని రకాల సౌకర్యాల ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలన్నారు. ఇచ్చిన హామీల అమలు, నిరుపేదల సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 9న హైదరాబాద్‌లో గిరిజన సింహగర్జన కార్యక్రమం నిర్వహిస్తామని, దానికి సన్నద్ధం చేసేందుకు అన్ని జిల్లాల్లో సమావేశాలు పెట్టి గిరిజనును చైతన్యం చేయాలని పిలుపునిచ్చారు. సదస్సులో జిల్లా అధ్యక్షులు గుగులోత్ నందూలాల్‌నాయక్, మోతీలాల్‌నాయక్, సురేశ్, గణపతినాయక్, రాంబాబునాయక్, వినోద్, నరేందర్, బాలాజీ, సుమన్, పూజ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్‌కు రాఖీ కుడుతున్న మహిళలు

## పెద్దమ్మతల్లికి ప్రత్యేక పూజలు

దంతాలపల్లి, ఆగస్టు 18: మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆదివారం ముదిరాజ్‌లు పెద్దమ్మతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రాంచంద్రూనాయక్ కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం మహిళలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టారు. కార్యక్రమంలో భట్టునాయక్, పొన్నోటి బాలాజీ, లింగరెడ్డి, గురుపాల్‌రెడ్డి, సతీశ్, యాకన్న, రాజశేఖర్, రవి, హరికృష్ణ, వీరన్న, సంపత్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 18: పట్టణంలోని బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ఆదివారం ముందస్తు రాఖీ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి సంస్థ ఇన్‌చార్జ్ సుజాత సభ్యులకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ శాంతికి సౌభ్రాతృత్వానికి మూలం రక్షబంధన్ అని, ఈ పవిత్ర భావం ప్రతి ఒక్కరిలో ఉండాలన్నారు. కార్యక్రమంలో టౌన్ సీఐ దేవేందర్, ఎస్సై దీపిక, డాక్టర్లు, బ్యాంక్ అధికారులు, ఆర్టీసీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## 'చలో హైదరాబాద్'ను జయప్రదం చేయాలి

దంతాలపల్లి: పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

దంతాలపల్లి, ఆగస్టు 18: కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎంఎల్) ఆధ్వర్యంలో ఈ నెల 22న చేపట్టనున్న 'చలో హైదరాబాద్' కార్యక్రమ పోస్టర్లను అదివారం మండల కేంద్రంలో ఆవిష్కరించారు. సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ ప్రజాపంథా తొర్రూరు డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న పాల్గొని మాట్లాడారు. సీఎం హామీల అమలులో తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారని, పూర్తి స్థాయిలో రైతులకు రుణామాఫీ చేయకుండా ఇబ్బందులు పెడుతున్నారనారు. హామీలు అమలు చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామాని హెచ్చరించారు. రాములు, యకయ్య, లింగయ్య, మహేశ్, ప్రవీణ్, మధు, వెంకన్న పాల్గొన్నారు.

**కొత్తగూడలో..**

కొత్తగూడ: కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ నెల 22న హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని కొత్తగూడ, గంగారం సంయుక్త మండలాల సమాయ కార్యదర్శి ల్యాదళ్ల రాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# ముత్యాలమ్మకు ఘనంగా బోనాలు

బయ్యారం: బోనాలతో బొడ్రాయి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు

మహబూబాబాద్ రూరల్, ఆగస్టు 18: ముత్యాలమ్మ తల్లికి ఆదివారం భక్తులు భక్తి శ్రద్ధలతో బోనాలు సమర్పించారు. జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. మహబూబాబాద్ పట్టణంలోని కోర్టు సెంటర్‌లో ఉన్న ముత్యాలమ్మ ఆలయానికి మహిళలు నెత్తిన బోనాలతో చేరుకొని ఉదయం నుంచి సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే బానోత్తు శంకర్‌నాయక్–సీతామహాలక్ష్మి దంపతులు ర్యాలీ గా వెళ్లి ముత్యాలమ్మకు బోనంతో మొక్కులు చెల్లించారు. పట్టణ వాసులు పిల్లాపాపలతో చేరుకొని నైవేద్యం సమర్పించారు. బెల్లం పాకం, సారా, కల్లును అమ్మవారికి ఆరబోశారు. ఈ సంవత్సరం ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని, మంచి, ఆయురారోగ్యాలు, పాడి పంటలు సమృద్ధిగా పండాలని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే, పట్టణంలో రామచంద్రపురం కాలనీ, శ్రీనగర్, గుమ్మడూరు, హనుమంతుని గడ్డ, నందినగర్ నుంచి అధిక సంఖ్యలో మహిళలు వచ్చి పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించారు. అదేవిధంగా ముత్యాలమ్మ తల్లిని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సతీమణి ఉమ బోనంతో వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని వేడుకొని, ముత్యాలమ్మకు నైవేద్యాలు సమర్పించారు.

**డోర్నకల్‌లో..**

డోర్నకల్: మున్సిపాలిటీ పరిధిలోని శాంతి నగర్ వాసులు ఆదివారం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. డప్పు చప్పుళ్ల నడుమ మహిళలు నెత్తిన బోనాలతో ఆలయానికి చేరుకొని బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

**బయ్యారంలో..**

బయ్యారం: మండల కేంద్రంతో పాటు, రంగాపురం గ్రామాల్లో ఆదివారం ముత్యాలమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. మహిళలు బోసేమొత్తుకొని ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# ప్రశాంతంగా పద్మశాలీ సంఘం ఎన్నికలు

కొత్తగూడ